నేడు అన్నమాచార్య జయంతి ఉత్సవాలు

అంబర్‌పేట, మే 24 : తాళ్లపాక అన్నమాచార్య జయంతి ఉత్సవాలను నేడు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ సాయి శృతి మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ వసుధామూరి తెలిపారు. హైటెక్ సిటీ, మాదాపూర్‌లోని శిల్పారామంలో సాయంత్రం 5 గంటల నుంచి జరిగే ఈ ఉత్సవాలకు నటుడు, మోటివేషన్ స్పీకర్ కె.వి.ప్రదీప్, యాంకర్ సరస్వతి ప్రదీప్, డాన్సర్, నటి ఆశ్రిత వేముగంటి నందూరి, మ్యూజిక్ డైరెక్టర్ డా.జ్యోష్యభట్ల తదితరులు అతిథులుగా విచ్చేస్తున్నారని చెప్పారు. ఆలిండియా రేడియో, దూరదర్శన్ కళాకారుడు లక్ష్మణమూర్తి శిక్షణలో సుమారు 100 మందికి పైగా విద్యార్థులు పాటలు పాడుతుంటే శాలిని అమరనేని, కనకహర్షిణి కూచిపూడి నృత్యరూపకం ఉంటుందని ఈవెంట్ మేనేజర్లు నందిని, యామిని తెలిపారు.

నేడు హైదరాబాద్ జిల్లా నెట్‌బాల్ ఎంపిక పోటీలు

అంబర్‌పేట, మే 24 : నెట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా స్థాయి సీనియర్స్ మహిళలు, పురుషుల ఎంపిక పోటీలు 25న కాచిగూడలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.విఘ్నేశ్వర్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సాయంత్రం 5:30 గంటలకు ఆధార్ జిరాక్స్, 4 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో పాఠశాల వద్దకు రావాలని సూచించారు. వివరాలకు 99120 62240లో సంప్రదించాలని కోరారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

చేపట్టనున్న యాంటీ లార్వా పనులు

అవగాహన కార్యక్రమాల నిర్వహణ

అబిడ్స్, మే 24 : వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా జీహెచ్ఎంసీ ఎంటమాలజీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో దోమలను నివారించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలలోకు దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పిస్తున్నారు.

ఇంటింటికీ ఎంటమాలజీ సిబ్బంది ..

ఇంటింటికీ ఎంటమాలజీ విభాగం సిబ్బంది వెళ్లి నివాసాలలోని వాటర్ ట్యాంకులు, సంపులో యాంటి లార్వా అభివృద్ధి చెందకుండా మందులను చల్లడంతో పాటు కవర్లు లేని డ్రమ్ములు, పాత్రల్లో తోక పురుగులు రాకుండా ప్రతి వారం నీటిని తొలగించి నూతనంగా పట్టుకోవాలని అధికారులు అవగాహన కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. నాలాలు, కాలువలు, మూసీలో దోమ గుడ్లను నిర్వీర్యం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ర్యాలీలు, పాఠశాలల్లోని విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి ప్రచారం చేయడం వంటి కార్యక్రమాలను కూడా చేపట్టనున్నారు. జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

యంత్రాల ద్వారా ఫాగింగ్..

బస్తీలలో యంత్రాల ద్వారా ఫాగింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు అందిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారు. అదే విధంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొబ్బరి చిప్పలు, రబ్బర్ ట్యూబులు లేకుండా చూడాలని, అవి ఉంటే అందులో నీరు నిలిచి దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను సైతం చేపట్టనున్నారు.

దోమలు పెరుగకుండా జీహెచ్ఎంసీ సర్కిల్ -12 అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం ఎంటమాలజీ అధికారులు మురికినీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి రసాయనాలు చల్లారు. నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రసాయనాలు చల్లడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

- మెహిదీపట్నం

రుగ్వేద సంహిత గ్రంథావిష్కరణ

సురభారతి సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రుగ్వేద సంహిత సంస్కృత గ్రంథావిష్కరణ సభ జరిగింది. ఓయూ సంస్కృత విభాగం పూర్వఅధ్యక్షుడు శ్రీరాములు అధ్యక్షతన సురభారతి సమితి ఆవరణలో ఐఎన్‌సీ మాజీ డీజీ డాక్టర్ సీఎస్ఆర్ ప్రభు ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, డాక్టర్ డీవీజీఏ సోమయాజులు, అనంత కృష్ణ, భట్టీశ్వరశర్మ, పీవీఎస్ శర్మ పాల్గొన్నారు.

- ముషీరాబాద్

ఈ నెల 31న జాబ్ మేళా

అంబర్‌పేట, మే 24 : ఈ నెల 31న పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (గ్రీన్ ల్యాండ్స్) ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు హరిసందీప్, మువ్వ రాంరెడ్డి, లక్ష్మీకుమారి తెలిపారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు,పేరొందిన సంస్థలు పాల్గొని ఉద్యోగులను నియమించుకోనున్నట్లు తెలిపారు. పదో తరగతి నుంచి బీటెక్, ఎంబీఏ అర్హత ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18-30 ఏండ్ల వారు అర్హులన్నారు. మేళాలో 25 సంస్థలు పాల్గొని 5 వేల ఉద్యోగాలను భర్తీ చేసుకుంటాయని తెలిపారు. మేళా రాణిగంజ్ గుజరాతీ హైస్కూల్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వెబ్‌సైట్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో సంప్రదించాలని, ఫోన్ నం. 9542433427లలో సంప్రదించాలని తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, మే 24 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ సబ్ డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సీబీడీ ఏడీ తెలిపారు.

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు..

విజయ్‌నగర్ కాలనీబస్టాప్, విజయ్‌నగర్ కాలనీ ఫుడ్ వరల్డ్, లక్కికిరాణ అండ్ జనరల్ స్టోర్, మిల్క్ బూత్ ఓల్డ్, న్యూ ప్రాంతాలు

మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు..

టోటల్ గ్యాస్ పెట్రోల్ పంప్, ఇందిరానగర్, ధోబీఘాట్, గాంధీ విగ్రహం ప్రాం తాలు..

మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు..

ఏసీ గార్డ్స్, ఎస్‌బీఐ బ్యాంక్, ఐడీబీఐ క్వార్టర్స్, బజార్‌ఘాట్ చర్చి, ఎ బ్యాటరీ లైన్, బిలాల్ మసీద్, అపెక్స్ ప్రింటింగ్ ప్రెస్, పోలీస్ క్వార్టర్స్, శాంతినగర్, పిక్చర్ హౌస్, గోకుల్‌నగర్, గ్లోరి థియేటర్, లక్డీకాపూల్, మున్సిపల్ కమీషన్ కార్యాలయం, గంగా జమున హోటల్ ప్రాంతాలు..

మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

వీబీఆర్ఐ, నైస్ హాస్పిటల్, ఐటీఐ మల్లేపల్లి, ఎ బ్యాటరీ లైన్, విజయ్‌నగర్ కాలనీ, లక్ష్మీనగర్, హుస్సేన్ మసీద్, పోలీస్ క్వార్టర్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారు.

ముషీరాబాద్ : ఆజామాబాద్ డివిజన్ 11కేవీ ఆజామాబాద్, మదర్‌డైరీ, ఆర్టీసీ ఎక్స్ రోడ్, దాయర మార్కెట్ ఫీడర్‌ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం.విజయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు..

ఆజామాబాద్ ఫీడర్ పరిధిలోని అచ్చుత్ రెడ్డి మార్గ్, సీపీఎం ఆఫీసు, రాంనగర్ గుండు, విద్యానగర్ పోస్టు ఆఫీసు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు..

మదర్‌డైరీ ఫీడర్ పరిధిలోని రాంనగర్ ఎక్స్‌రోడ్, మదర్ హైస్కూల్, లక్ష్మమ్మ పార్కు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు..

ఆర్టీసీ ఎక్స్ రోడ్ ఫీడర్ పరిధిలోని రిసాల, అంబేద్కర్‌నగర్, హరినగర్, అచ్చయ్యనగర్, ఎఆర్‌కేనగర్ పరిసర ప్రాంతాలు

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు..

దాయర మార్కెట్ ఫీడర్ పరిధిలోని సాగర్‌లాల్ ఆసుపత్రి, దాయర మార్కెట్, హరినగర్, తాడికాంపౌండ్ పరిసర పాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

సీవరేజీ లైన్ నిర్మాణ పనులు

నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం డివిజన్ ఎంఐజీహెచ్ నుంచి మురాద్‌నగర్ కుంట వరకు సీవరేజీ లైన్ నిర్మాణ పనులను జలమండలి ప్రాజెక్ట్ విభాగం అధికారులు శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆదేశాలతో ఎంఐఎం నాయకుడు షెహబాజ్ పనులను పరిశీలించారు.

- అబిడ్స్

మార్షల్ ఆర్ట్స్‌లో పతకాలు

గోవా మెగా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్-24 పోటీలలో రాంనగర్‌కు చెందిన టీవీకే తైక్వాండో అకాడమీ విద్యార్థులు ఐదు బంగారు, మూడు వెండి పతకాలు సాధించారు. క్యోరుగి, పూమ్సే విభాగంలో బంగారు వెండి పతకాలు సాధించిన విద్యార్థులకు ప్రముఖ సినీ నటుడు సుమన్ శుక్రవారం బహుమతులు అందజేసి అభినందించారు. సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ మాస్టర్, టీవీకే తైక్వాండో అకాడమీ ఫౌండర్ వేణు, మాస్టార్లు దయాకర్, సురేశ్, రాజు పాల్గొన్నారు.

- ముషీరాబాద్

పట్టుదలతో కృషి చేస్తే లక్ష్యం సులభం

చిక్కడపల్లి,మే 24 : లక్ష్య సాధనకు క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే విజయం సులభతరం అవుతుందని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాల ప్రిన్సిపాల్ మట్టా శేఖర్ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో బీఏ, బీకాం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ బండ్ల శ్రీధర్, అధ్యాపకులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యా ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. అవసరం మేరకే మొబైల్ వాడకం, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని కృషి చేయాలని సూచించారు.

నల్లకుంటలో రోడ్డుపైకి మురుగునీరు

నల్లకుంట వార్డు కార్యాలయాన్ని తిలక్‌నగర్ పార్కులో ఏర్పాటు చేశారు. కార్యాలయం చుట్టుపక్కల వరదనీరు చేరింది. వరద పోవడానికి ఏర్పాటు చేసిన పైపులైన్ చెత్తతో మూసుకుపోవడంతో వరదనీరు రోడ్డుపైనే నిలిచి, దుర్వాసన వస్తున్నది. దోమలు వృద్ధి చెందాయి. అయినా.. పట్టించుకునే నాథుడు కరువయ్యాడని స్థానికులు వాపోతున్నారు. అంతేగాక చెట్లకొమ్మలు పడడంతో రోడ్డు కూడా పూర్తిగా మూసుకుపోయింది. ఫిర్యాదు చేసినా సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు స్పందించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని వెంటనే మురుగు నీరును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

- అంబర్‌పేట

ఓపెన్ జిమ్, పాత్‌వే పనులను పూర్తి చేయాలి

పార్క్‌లో నిర్మిస్తున్న ఓపెన్ జిమ్, పాత్‌వే పనులు త్వరగా పూర్తి చేయాలని కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కవాడిగూడ డివిజన్ దోమలగూడ ఎంసీహెచ్ క్వార్టర్స్ ఈ-సేవ మున్సిపల్ పార్కులో ఓపెన్ జిమ్, పాత్‌వే నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జి.వెంకటేశ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంసీ మహేందర్ బాబు, ఎ.ప్రభాకర్, రాజుగౌడ్, దిలీప్ యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- కవాడిగూడ

డ్రైనేజీ మరమ్మతులు

మల్లేపల్లి డివిజన్‌లోని న్యూ అఫ్జల్‌సాగర్‌లోని గటాల మసీదు ప్రాంతంలో శుక్రవారం జలమండలి అధికారులు సీవరేజీ, డ్రైనేజీ లైన్ల మరమ్మతులను చేపట్టారు. స్థానికులు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌కు ఫిర్యాదులు చేయడంతో జలమండలి అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు.

- మెహిదీపట్నం

అయోధ్యలో రామ మందిర నిర్మాణం అత్యద్భుతం

అయోధ్యలో రామ మందిర నిర్మాణం అత్యద్భుతమని లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేశ్ జాగిర్ధార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రామ్‌లల్లాను దర్శించుకొని పూజలు చేశారు.

- సుల్తాన్‌బజార్

మనస్థాపంతో.. భర్త ఆత్మహత్య

కాచిగూడ, మే 24 : భార్య ఇంట్లోంచి వెళ్లగొట్టిందని మనస్థాపంతో భర్త ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ మక్సూద్ తెలిపిన వివరాల ప్రకారం.. సైదాబాద్‌కు చెందిన మహ్మద్ ఇస్మాయిల్ (55) తాగుడుకు బానిసైనాడు. భార్య మందలించినా మార్పురాలేదు. దీంతో భార్య ఇంట్లోంచి వెళ్లగొట్టింది. మనస్థాపంతో ఫలక్‌నుమా - శివరాంపల్లి రైల్వేస్టేషన్ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

చాకుతో దాడి.. ఇద్దరు యువకుల అరెస్ట్

కాచిగూడ, మే 24 : పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని డబీర్‌పుర రైల్వేస్టేషన్‌లో ఓ వ్యక్తిపై దాడిచేసిన ఇద్దరు యువకులను కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. డబీర్‌పురకు చెందిన మహ్మద్ షాకీర్ కుమారుడు మహ్మద్ రహన్ , యాకుత్‌పురకు చెందిన అబూబాకర్ కుమారుడు దహూద్‌బిన్ అబూబాకర్ ఇద్దరు కారు డ్రైవర్లు. అయితే యాకుత్‌పురకు చెందిన మహ్మద్ ఫైజ్‌ఖాన్ బుధవారం సాయంత్రం స్నేహితునితో కలిసి డబీర్‌పుర రైల్వేస్టేషన్‌లో కూర్చున్నాడు. అక్కడకు వచ్చిన మహ్మద్ రహన్, దహూద్ బిన్ అబూబాకర్ పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని మహ్మద్ ఫైజ్‌ఖాన్‌పై చాకుతో దాడిచేసి పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రహన్, దహూద్‌బిన్ అబూబాకర్‌ను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ బీజీ ప్రసాద్‌రావు తెలిపారు.

26న ఉచిత కంటి వైద్యశిబిరం

కాచిగూడ : పాతబస్తీ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జ్ఞానభారతి స్కూల్, హనుమాన్‌నగర్ ఉప్పుగూడలోని సాయికృప వాసంత బాంకెట్ హాల్‌కు రావాలని, 9949238492లో సంప్రదించవచ్చునని తెలిపారు. కిమ్స్, సన్‌షైన్ దవాఖాన వైద్యుల పర్యవేక్షణలో కంటి, బీపీ, షుగర్, 2డీ , ఈసీజీ, బీఎండీ, మోకళ్ల , జనరల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థి నాయకులపై కేసులు ఎత్తివేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎం. నారాయణ

చిక్కడపల్లి,మే 24 : పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్‌రెడ్డి తదితర విద్యార్థి నాయకులపై పెట్టిన పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్ రెడ్డి, విద్యార్థి నాయకుడు బి.శివపై కేసు ఎత్తివేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విద్యార్థి సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణరావు మాట్లాడుతూ.. కుట్రపూర్వకంగా ఫిబ్రవరిలో బనాయించిన అక్రమ కేసులో ఈ నెల 18న విద్యార్థి నాయకుల పేర్లను అక్రమంగా చేర్చారన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సాంబశివరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం మోపిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేశ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రహమాన్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనికుమార్, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి, మమత, అరుణ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, సతీశ్, రత్నంరమేశ్, ధరణి, గణేశ్ పాల్గొన్నారు.

బేసిక్ పెన్షన్ విడుదల చేయాలి

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ యాదయ్యకు వినతిపత్రం అందజేస్తున్న రాంప్రసాద్, ఎల్లేశ్

అబిడ్స్, మే 24: ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధితులకు అందించాల్సిన పునరావాసం 2,349 మంది బాధితులకు అందకవారు ఇబ్బందులకు గురవుతున్నారని, నిధులు విడుదల కాగానే బేసిక్ పెన్షన్లు అందేలా చూడాలని హైదరాబాద్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బత్తుల రాంప్రసాద్, బోయిని ఎల్లేశ్ మాదిగ కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ పెరిక యాదయ్యను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్‌లో 239 మంది బాధితులకు గాను రూ. 2,26, 78,750 అందించాల్సి ఉందని, ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆరు కోట్లు విడుదల చేయనున్నట్లు తెలిసిందన్నారు. మొదటి ప్రాధాన్యతగా బేసిక్ పెన్షన్ కుటుంబాలకు అందించడంతో పాటు అత్యాచార, హత్యకు గురైన బాధిత కుటుంబాలను ఆదుకొవాలని కోరారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

గుడిమల్కాపూర్‌లోని ఝాంసింగ్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. 30వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఆలయ ఈఓ కృష్ణారావు పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు.

- కార్వాన్

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో కార్యనిర్వాహణాధికారి కె.రామాంజనేయులు, వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

- చిక్కడపల్లి



కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ పెద్ద కుమారుడు అఫ్సర్ మొహినుద్దీన్ వివాహం గురువారం రాత్రి చంపాపేట్‌లోని మంద నర్సింహారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. వివాహానికి ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

- మెహిదీపట్నం

ఆకట్టుకున్న నాగమండలం నాటకం

నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

రవీంద్రభారతి, మే 24 : రసరంజని హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిశుంభిత స్కూల్ ఆఫ్ డ్రామా హైదరాబాద్ సమర్పణలో రచన గిరీష్ కర్నాడ్, డా.రామ్ హోలగుండి దర్శకత్వం వహించిన నాగమండలం నాటకం శుక్రవారం రవీంద్రభారతిలో ప్రదర్శించారు. నాటక సారాంశం.. రాణి అనే ఒక పల్లెటూరి అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. అయితే రానికి ఆమె తల్లిదండ్రులు తనకు ఇష్టం లేకున్నా అప్పన్న అనే వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేస్తారు. రాణి ఎన్నో కలలతో అప్పన్న ఇంటికి వెళ్తుంది. కాని తను ఊహించిన దాని కన్నా భయంకరమైన జీవితాన్ని అనుభవిస్తుంది. ప్రతి రోజూ అప్పన్న రాణిని ఇంటో ఉంచి తాళం వేసి, తన ప్రియురాలి దగ్గరికి వెళతాడు. రాణి గురించి పట్టించుకునే వాడు కాదు. ఒకరోజు అన్నం ఎర్రగా మారడంతో తీసుకెళ్లి నాగరాజు పుట్టలో పోస్తుంది. అప్పుడు నాగుపాము రాణికి ఆకర్షితుడై అప్పన్నగా మారి ప్రతిరోజూ రాణిని కలిసి ప్రేమగా చూసుకుంటాడు. అప్పుడు రాణి కూడా తన భర్తగా భావించి అతనితో కాపురం చేస్తుంది. మోహన్ సేనాపతి, అనువాదం భార్గవిరావు తదితరులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మల తొలగింపు

మెహిదీపట్నం డివిజన్‌లోని దిల్‌షాద్‌నగర్, కనకదుర్గ ఆలయం పరిసర ప్రాంతాల్లో వర్షం కారణంగా విరిగిపడిన చెట్ల కొమ్మలను జీహెచ్ఎంసీ బృందాలు శుక్రవారం మధ్యాహ్నం వరకు తొలగించారు. నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆదేశాలతో జీహెచ్ఎంసీ, విద్యుత్, ఎమర్జన్సీ బృందాలు స్పందించి చర్యలు చేపట్టారు. పనులను ఎంఐఎం ఏరియా ప్రెసిడెంట్ సమీఉల్లా చాంద్ పర్యవేక్షించారు.

- అబిడ్స్

చెత్త కుప్పల తరలింపు

హిల్‌కాలనీ, ఆలపాటినగర్‌లో చెత్త కుప్పల తొలగింపునకు జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. సర్కిల్ 12 ఏఎంఓహెచ్ డాక్టర్ విజయ్ ఆదేశాలతో పారిశుధ్య విభాగం అధికారులు రాంకీ సిబ్బందితో కలిసి చెత్త కుప్పలను తరలించారు. పనులను ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆదేశాలతో ఎంఐఎం నాయకుడు ఖైసర్ పర్యవేక్షించారు.

- మెహిదీపట్నం

PUBLIC NOTICE

The General public is hereby informed that our clients **Smt NITI PAREKH** W/o Moolchand Parekh, and **Sri KARTIK PAREKH** S/o Sri Moolchand Parekh R/o Hyderabad, T.S. are jointly entered into an Agreement of Sale on Dated. 06-05-2024 intend to Purchase the Shop No. 308 on third Floor of **"BLUE HOPE"** admeasuring 1497 Sq.Fts, Two Car Parking Space (i.e., Parking No.s 41 and 42) in the Cellar + 3 with sole rights, together with undivided Share of 51 Sq.Yards (Out of 4032 Sq.Yards) of Premises Municipal Bearing No.s 4-1-875,876,877 and 877/1, Situated at Tilak Road, Abids, Hyderabad, T.S, and bounded by NORTH: Office No. 307, SOUTH: Office No. 309, EAST: Open to Sky, WEST: Corridor, with **Sri MASOOD SHAIK** S/o Sri Shaik Sayeed, and **Smt RUBANA SHAIK** W/o Sri Masood Shaik Both are R/o H.No. 12-2-83/33/A/1, Alapati Nagar, Mehdipatnam, Asif Nagar-500028, Hyderabad, T.S.and paid substantial amount towards earnest money as a part of sale consideration.

Any person/s having any right, claim, title or interest of any nature whatsoever may contact the undersigned with the relevant documents within FIVE DAYS from this date failing which our clients shall conclude the sale transaction and any objections thereafter shall be deemed to have been waived and shall not be entertained.

M/s M.S.REDDY LAW FIRM
METTU SRINIVAS REDDY
METTU BHASKER
Advocates
5-1-574/ABCD,Bank Street, Koti,
Troop Bazar, Hyderabad.T.S.
Cell No.8328574800,9948093330.